# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**
**తేదీ:** 07.03.2026

రాజధాని అమరావతిలో మొదలుకానున్న **"IIULER"** యూనివర్సిటీ నిర్మాణ కార్యకలాపాలు..పూర్తైన ఒప్పందం

ప్రజారాజధాని అమరావతి నగరంలో అంతర్జాతీయ స్థాయి న్యాయ విద్యా సంస్థ ఏర్పాటుకు కీలక అడుగు పడింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా- పెరల్ ఫస్ట్ ఆధ్వర్యంలో స్థాపించనున్న ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(IIULER) స్థాపనకు సంబంధించిన ఒప్పందం శుక్రవారం అమరావతి- మందడం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో, సబ్ రిజిస్ట్రార్ Ch. రాంబాబు సమక్షంలో జరిగింది.

APCRDA తరఫున జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్) జుబిన్ చిరాన్ రాయ్ అధీకృత ప్రతినిధిగా ఈ ఒప్పందంపై సంతకం చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా- పెరల్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి అశోక్ కుమార్ పాండే సంబంధిత లీజ్ డీడ్‌పై సంతకం చేశారు.

రాజధాని అమరావతిలోని శాఖమూరులో 55 ఎకరాల భూమిని భారత బార్ కౌన్సిల్ ట్రస్ట్- పెరల్ ఫస్ట్‌కు APCRDA కేటాయించింది. ఈ ప్రాజెక్టు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్- పెరల్ ఫస్ట్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న రాజ్యసభ సభ్యుడు మనన్ కుమార్ మిశ్రా ఆలోచనతో ప్రారంభమైంది. ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో దేశంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో న్యాయ విద్య, పరిశోధనలు, ప్రొఫెషనల్ శిక్షణకు అమరావతి కేంద్రంగా మారనుంది. అలాగే అమరావతి రాజధాని ప్రాంత అభివృద్ధిలో ఈ విద్యాసంస్థ కీలకపాత్ర పోషించనుంది.

విశ్వవిద్యాలయ క్యాంపస్ & అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్– పెరల్ ఫస్ట్ సుమారుగా రూ.300 కోట్ల పెట్టుబడిని అమరావతిలో దశలవారీగా పెట్టాలని ప్రణాళిక రూపొందించింది. ప్రాజెక్టు ప్రారంభ దశలోనే సుమారు 200 మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడనున్నాయి. విశ్వవిద్యాలయ విస్తరణతో అమరావతిలో మరిన్ని ఉద్యోగాలు, విద్యా అవకాశాలు ఏర్పడనున్నాయి.

అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ స్థాపనతో అంతర్జాతీయ స్థాయి న్యాయ విద్య, సంబంధిత రంగాల్లో పరిశోధన, విదేశీ విద్యాసంస్థలతో విద్యా భాగస్వామ్యాలు పెరగనున్నాయి. ఈ విశ్వవిద్యాలయం భవిష్యత్ న్యాయవాదులు, పరిశోధకులను తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించనుంది.

ఈ ప్రాజెక్టుకు సహకారం అందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, APCRDA అధికారులకు మనన్ కుమార్ మిశ్రా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి ప్రాంతంలో విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సీఆర్డీఏ.**

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),

**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 52223

**Press Release Date:**
07.03.2026

**Agreement Executed for Establishment of India International University of Legal Education and Research (IIULER) in Amaravati**

An agreement for the establishment of the India International University of Legal Education and Research (IIULER) was executed on Thursday at the Mandadam Sub-Registrar Office in Amaravati. The agreement was registered before the Sub-Registrar, Sri Ch. Rambabu. On behalf of the Andhra Pradesh Capital Region Development Authority (APCRDA), the agreement was executed by the authorised signatory, Joint Director (Estates), Sri Jubin Cheeran Roy.

The Government of Andhra Pradesh, through the Andhra Pradesh Capital Region Development Authority (APCRDA), has allotted 55 acres of land at Sakhamuru in the Capital City of Amaravati, Guntur District, to the Bar Council of India Trust – PEARL FIRST for establishing the India International University of Legal Education and Research.

The initiative has been conceptualised by Sri Manan Kumar Mishra, Senior Advocate of the Supreme Court of India, Chairman of the Bar Council of India Trust – PEARL FIRST and Member of Parliament (Rajya Sabha). The project represents an important step toward strengthening world-class legal education, research and professional training in India, while contributing to the academic and economic development of the Amaravati Capital Region.

The Bar Council of India Trust – PEARL FIRST plans to invest approximately ₹300 crore in a phased manner for the development of the university campus and associated infrastructure. The project is expected to generate employment opportunities for around 200 people in the initial phase, with the potential to create additional academic and professional opportunities as the institution expands in the coming years.

The establishment of the India International University of Legal Education and Research at Amaravati is expected to significantly contribute to the advancement of legal education, research in emerging areas of law and international academic collaboration. The university will also play an important role in nurturing future legal professionals, scholars and policymakers.

The lease deed for the project was executed on 6 March 2026 by Sri Jubin Cheeran Roy, Joint Director (Estates), on behalf of APCRDA, and Sri Ashok Kumar Panday, Officiating Secretary, on behalf of the Bar Council of India Trust – PEARL FIRST.

Sri Manan Kumar Mishra expressed his gratitude to the Government of Andhra Pradesh and APCRDA for their support and vision in facilitating this significant initiative, which is expected to strengthen the legal education ecosystem and further enhance the academic stature of Amaravati.

**Commissioner’s Office,**
**APCRDA**

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# అంతర్జాతీయ న్యాయవిద్య పరిశోధన కేంద్రంగా అమరావతి

## ఐఐయూఎల్ఈఆర్‌తో సీఆర్డీఏ ఒప్పందం



**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి :** రాజధాని అమరావతి నగరంలో అంతర్జాతీయ స్థాయి న్యాయ విద్యా సంస్థ ఏర్పాటుకు కీలక అడుగు పడింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా- పెరల్ ఫస్ట్ ఆధ్వర్యంలో స్థాపించనున్న ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐయూఎల్ఈఆర్ ) స్థాపనకు సంబంధించిన ఒప్పందం శుక్రవారం అమరావతి- మందడం సబ్ రిజిస్ట్రార్ర్ కార్యాలయంలో, సబ్ రిజిస్ట్రార్ సీహెచ్ రాంబాబు సమక్షంలో జరిగింది. ఏపీసీఆర్డీఏ తరపున జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్) జుబిన్ చిరాన్ రాయ్ అధీకృత ప్రతినిధిగా ఒప్పందంపై సంతకం చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా- పెరల్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి అశోక్ కుమార్ పాండే సంబంధిత లీజ్ డీడ్‌పై సంతకం చేశారు. రాజధాని అమరావతిలోని శాఖమూరులో 55 ఎకరాల భూమిని భారత బార్ కౌన్సిల్ ట్రస్ట్- పెరల్ ఫస్ట్‌కు సీఆర్డీఏ కేటాయించింది. ఈ ప్రాజెక్టు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్- పెరల్ ఫస్ట్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న రాజ్యసభ సభ్యుడు మనన్ కుమార్ మిశ్రా ఆలోచనతో ప్రారంభమైంది. విశ్వవిద్యాలయం ఏర్పాటుతో దేశంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో న్యాయ విద్య, పరిశోధనలు, ప్రొఫెషనల్ శిక్షణకు అమరావతి కేంద్రంగా మారనుంది. అలాగే అమరావతి రాజధాని ప్రాంత అభివృద్ధిలో ఈ విద్యాసంస్థ కీలకపాత్ర పోషించనుంది. విశ్వవిద్యాలయ క్యాంపస్, అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్- పెరల్ ఫస్ట్ సుమారుగా రూ.300 కోట్ల పెట్టుబడికీ దశలవారీ ప్రణాళిక రూపొందించింది. ప్రాజెక్టు ప్రారంభ దశలోనే సుమారు 200 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశ్వవిద్యాలయ విస్తరణతో అమరావతిలో మరిన్ని ఉద్యోగాలు, విద్యా అవకాశాలు ఏర్పడనున్నాయి. అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ స్థాపనతో అంతర్జాతీయ స్థాయి న్యాయ విద్య, సంబంధిత రంగాల్లో పరిశోధన, విదేశీ విద్యా సంస్థలతో విద్యా భాగస్వామ్యాలు పెరగనున్నాయి. ఈ విశ్వవిద్యాలయం భవిష్యత్ న్యాయవాదులు, పరిశోధకులను తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించనుంది. ఈ ప్రాజెక్టుకు సహకారం అందించిన ప్రభుత్వం, సీఆర్డీఏ అధికారులకు మనన్ కుమార్ మిశ్రా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి ప్రాంతంలో విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడగలదన్నారు.